క్లుప్తంగా

ఇంటింటి సర్వేను వేగవంతం చేయండి



సర్వేను పరిశీలిస్తున్న అధికారులు

మధిర: ముసాయిదా ఓటరు జాబిత సవరణపై ఇంటింటి సర్వేను వేగవంతం చేయాలని డిప్యూటీ కలెక్టర్ ప్రసూనాంబ అన్నారు. శుక్రవారం ఆమె ఆర్డీఓ గణేష్, నాయబ్ తహసీల్దార్ సురేష్‌లతో కలిసి మధిరలోని మధిరలోని గవర్నమెంట్ హై స్కూల్, సిరిపురం స్కూల్‌లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అనంతరం స్థానిక బూత్ లెవల్ అధికారులతో సమావేశమై సలహాలు, సూచనలు చేశారు.

మహిళలు రుణాలు పొందాలి..

కల్లూరు: మహిళలు బ్యాంక్ లింకేజీ, స్త్రీ నిధి, సీఐఎఫ్ రుణాలు పొంది సకాలంలో చెల్లించి సుస్థిరాభివృద్ధి సాధించాలని ఎంపీడీఓ చంద్రశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం స్త్రీశక్తి భవన్‌లో నిర్వహించిన 19వ వార్షిక మహాసభ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో ఉషోదయ మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నిర్మల, పాలకవర్గ కమిటీ సభ్యులు, ఏపీఎం వెంకట్రామారావు, సీసీలు రాజ్యలక్ష్మి, వెంకటేశ్వర్లు, శ్యామలాదేవి, వెంకట్రావమ్మ, ఎస్తేరు, ఫాతిమా, అకౌంటెంట్ అపర్ణలక్ష్మి, గ్రామ సమాఖ్య అధ్యక్షులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు బస్ పాస్‌లు పంపిణీ

ఎర్రుపాలెం: మండలంలోని అయ్యవారిగూడెంలో శుక్రవారం మధిర ఆర్టీసీ బస్ డిపో మేనేజర్ శంకర్‌రావు ఆదేశాల మేరకు పలువురు దివ్యాంగులకు 50శాతం రాయితీతో కూడిన బస్ పాస్‌లను.. ఇన్‌చార్జ్‌లు నాగుల్‌మీరా, చిన్నబాబు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాఘవరావు, దివ్యాంగుల మండల కమిటీ అధ్యక్షుడు కోట.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

బోనకల్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రైల్వే రక్షణ దళం ఇన్‌స్పెక్టర్ సురేష్‌బాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన స్వచ్ఛతహీ సేవా కార్యక్రమంలో నాయన పాల్గొని మాట్లాడారు. రైల్వేలైన్ పరిసరాల్లో చెత్తను వేయొద్దని కోరారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో రైల్వే ఏఎస్ఐలు మోదీన్‌సా, ప్రసన్నకుమార్, సిబ్బంది మహేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

ఎర్రుపాలెం: మండలకేంద్రంలో శుక్రవారం పలువురి వాహనాలను పోలీసులు తనిఖీ నిర్వహించారు. జిల్లాలోని కల్లూరు, పెనుబల్లి మండలాల్లో చైన్ స్నాచింగ్ సంఘటలను చోటు చేసుకోవడంతో ఎస్‌ఐ పి వెంకటేష్, సిబ్బంది ద్విచక్ర వాహనాలను తనిఖీ చేశారు.

సన్మానం

కారేపల్లి: మండలంలోని ఉసిరికాయలపల్లి ఆశ్రమ పాఠశాలలో విధులు నిర్వర్తించి, ఇటీవల బదిలీపై వెళ్లిన హెచ్ఎం బానోత్ నామానాయక్, ఉపాధ్యాయులు రవి, శ్రీరామ్, నాగమణి, శ్యాంసుందర్, జూనియర్ అసిస్టెంట్ కిషోర్‌రెడ్డిలను శుక్రవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాందాస్, శ్రీని వాస్, రామారావు, బాల్‌సింగ్, సోమ్లా పాల్గొన్నారు.

పేదల గృహాలకు రాయితీపై విద్యుత్ మీటర్లు

కల్లూరురూరల్: పేదల గృహాలకు రాయితీపై విద్యుత్ మీటర్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం సంకల్పించింది. ఈ మేరకు ఈ నెల 30వ తేదీ వరకు రూ.938లు చెల్లించినట్లయితే రెండు రోజుల్లోగా విద్యుత్ మీటర్లు గృహాలకు అమరుస్తారు. గృహజ్యోతిలో అర్హులై ఉండి మీటర్లు లేని పేదలకు ఈ పథకం ఎంతో మేలు చేస్తుంది. 0.5 కిలోవాట్ల విద్యుత్‌తో మీటర్ మంజూరు చేయనున్నారు. ఇందు కోసం లబ్ధిదారులు డెవలప్మెంట్ ఛార్జీలు, సెక్యూరిటీ డిపాజిట్, జీఎస్టీ, మొత్తం కలిపి కేవలం రూ.938లు విద్యుత్ శాఖ ఏఈ సెక్షన్ కార్యాలయంలో చెల్లించాలన్నారు. రైతుపై రాయితీపై విద్యుత్ మీటర్ కోసం ఇంటి పన్ను రశీదు, గ్రామ పంచాయతీ అనుమతి, ఆధార్‌కార్డు లేనట్‌లైతే రేషన్‌కార్డు, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు రూ.938లు ఈ నెల 30వ తేదీ వరకు చెల్లించాలని కల్లూరు విద్యుత్ శాఖ ఏఈ గణేష్ తెలిపారు.

రక్తదాన శిబిరం

మధిర: ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా శుక్రవారం బీజేపీ యువ మోర్చ ఆధ్వర్యంలో మధిరలో తలసేమియా పిల్లలు, గర్భిణుల కోసం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ శిబిరాన్ని ప్రారంభించి.. యువకులను అభినందించారు. కార్యక్రమంలో మధిర అసెంబ్లీ కన్వీనర్ నాగేశ్వరరావు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



మొక్కను నాటిన ఎమ్మెల్యే రాగమయి, తదితరులు

పెనుబల్లి: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. మండలంలోని మండాలపాడు వశిష్ఠ డెవలపర్స్ వెంచర్‌లో ఏర్పాటు చేసిన వన మహోత్సవానికి ఎమ్మెల్యే రాగమయి హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్, మండల సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు, రామారావు, శ్రీనివాసరెడ్డి, చిన్నస్వామి, నవజీవన్, కరీముల్లా, మాధవరెడ్డి, కిషోర్, ఎంపీడీఓ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ కార్యాలయ పరిశీలన..

కల్లూరు: కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయాన్ని శుక్రవారం ఎమ్మెల్యే రాగమయి సందర్శించి.. రికార్డులు పరిశీలించారు. మార్కెట్ కమిటీలో త్వరలో నిర్మించబోయే విశ్రాంత భవన నిర్మాణ మ్యాప్‌ను అధికారుల ద్వారా తెలుసుకుని పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, కాంగ్రెస్ నాయకులు దయానంద్, ప్రభాకర్ చౌదరి, నగేష్, నరసింహారావు, రాబల్లి తదితరులు పాల్గొన్నారు.

చందర్‌రావుకు పరామర్శ..

ఇటీవల అనారోగ్యానికి గురైన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పసుమర్తి చందర్‌రావును ఎమ్మెల్యే పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు.

రోషమ్మకు నివాళి..

తల్లాడ: మండలంలోని అన్నారుగూడెంలో సొసైటీ డైరెక్టర్ గోవింద్ శ్రీనివాసరావు మాతృమూర్తి అన్నారుగూడెం గ్రామ పంచాయతీ మాజీ వార్డు సభ్యురాలు రోషమ్మ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దయానంద్, కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నీరజ, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం

కొణిజర్ల: ఆరోగ్యవంతమైన సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తహసీల్దార్ తఫ్జల్ హుస్సేన్, ఐసీడీఎస్ సీడీపీఓ సీహెచ్.కమలప్రియ తెలిపారు. శుక్రవారం తనికెళ్ల రైతువేదికలో నిర్వహించిన పోషకాహార మాసోత్సవాల్లో వారు పాల్గొని.. పోషకాహార ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తల్లి మంచి పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకున్నప్పుడే బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడన్నారు. అనంతరం ఏసీడీపీఓ ఉషారాణి మాట్లాడుతూ.. కిషోర బాలికల ఆరోగ్యం వారు తీసుకోవాల్సిన పోషకాహారాల గురించి వివరించారు. అనంతరం తహసీల్దార్ చేతుల మీదుగా చిన్నారికి అన్నప్రాసన వేడుక నిర్వహించారు. గర్భిణులకు సామూహిక సీమంతం చేసి గాజులు, పూలు, జాకెట్ ముక్కలు అందజేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు రాజ్యలక్ష్మి, అరుణ, జ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



కొణిజర్ల: మాట్లాడుతున్న తహసీల్దార్ తఫ్జల్ హుస్సేన్

రక్తహీనతపై అవగాహన..

బోనకల్: పోషణ మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని కస్తూర్బా, గురుకుల పాఠశాల విద్యార్థినులకు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి రక్తహీనతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా ఆర్‌బీఎస్‌కే వారు విద్యార్థులకు రక్తపరీక్షలు నిర్వహించారు. అనంతరం పోషణ ప్రతిజ్ఞ చేయించారు. అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, నాగమణి, శిరీష, రత్నకుమారి పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ



పుస్తకాలు అందిస్తున్న తహసీల్దార్ అనంతరాజు

చింతకాని: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తహసీల్దార్ కూరపాటి అనంతరాజు తెలిపారు. మండలంలోని నాగులవంచ, పందిళ్లపల్లి, సీతంపేట, చిన్నమండవ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఖమ్మం గ్రేస్ సర్వీస్ సొసైటీ అందజేసిన స్కూల్ బ్యాగులు, నోటుపుస్తకాలు, పలకలను శుక్రవారం తహసీల్దార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ర్యాంక్‌లను సాధిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో సీజేఎం సూపర్‌వైజర్ ఎర్నెస్ట్ పాల్, చిన్నమండవ పాస్టర్ దానియేలు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గ్రేస్ సొసైటీ ఆధ్వర్యంలో..

బోనకల్: గ్రేస్ సొసైటీ ఆధ్వర్యంలో బోనకల్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్, బ్యాగ్‌లు, పలకలను శుక్రవారం తహసీల్దార్ పున్నం చందర్, సీజీఎమ్ సూపర్‌వైజర్ ఎర్నెస్ట్‌పాల్ చేతులమీదుగా అందజేశారు. కార్యక్రమంలో బిషప్ జాకబ్, గ్రేస్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో..

తల్లాడ: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం గొల్లగూడెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఒకటి నుంచి 5 తరగతుల విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేశారు. అనంతరం తల్లాడలో ప్రపంచ పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య వర్కర్లకు చేతి గ్లౌజులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు బెల్లంకొండ ఆంజనేయులు, కోశాధికారి శీలం వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

మున్నేరు బాధితులకు డీసీబీ బ్యాంక్ వితరణ



ఎమ్మెల్యే రాగమయికి డీసీబీ వితరణ అందజేస్తున్న నిత్యావసరాలు

సత్తుపల్లి: ఖమ్మం మున్నేరు వరద బాధితుల సహాయార్థం సత్తుపల్లి డీసీబీ బ్యాంక్ ఆధ్వర్యాన శుక్రవారం బియ్యం, దుస్తులు వితరణ అందించారు. వీటిని ఎమ్మెల్యే మట్టా రాగమయి, దయానంద్ చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ కిరణ్‌కుమార్, చెన్నారావు, సురేష్, కిషోర్, సత్యనారాయణ, ముస్తాక్, హరీష్, రామసత్యనారాయణ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

36 క్వింటాళ్ల బియ్యం వితరణ..

తల్లాడ: మండలంలోని నారాయణపురంలో వరద బాధితుల సహాయార్థం 36 క్వింటాళ్ల బియ్యాన్ని సేకరించి సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయికి అందజేశారు. నారాయణపురంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటికీ తిరిగి బియ్యం సేకరించి.. స్థానిక కోదండ రామాలయం వద్ద ఒక వ్యాన్‌లో వేసి సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి తరలించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి కృష్ణారెడ్డి, జనార్దన్‌రెడ్డి, లక్ష్మీరెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకటనారాయణరెడ్డి, ప్రసాద్, న్యాయ వాది బ్రహ్మారెడ్డి, కంచె సాను వెంకటేశ్వరరావు, భూమిరెడ్డి, భూక్యా సత్యం పాల్గొన్నారు.

20ఎస్‌పిఎల్123 తల్లాడ: నారాయణపురంలో..

గిరిజన కుటుంబానికి ఆర్థిక సాయం

కల్లూరురూరల్: కల్లూరుకు సమీపంలోని జీడీపీపల్లిలో కిడ్నీ వ్యాధితో బాధపడుతూ శుక్రవారం మృతి చెందిన గిరిజన యువకుడు బానోత్ రమేష్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కినేని రమేష్ ఆర్థిక సాయం అందించారు. ఈ మేరకు రమేష్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు నరేందర్, దామాల రాజు, సంఘం రామకృష్ణ పాల్గొన్నారు.

పోరాటాలు చేసేది కమ్యూనిస్టులే



మాట్లాడుతున్న సత్యనారాయణ

ఏన్కూరు: దేశంలో బడుగు, బలహీన వర్గాల కోసం ప్రజాపోరాటాలు చేసేది కమ్యూనిస్టులేనని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మెరుగు సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం మండలంలోని రాయమాదారంలో నిర్వహించిన సీపీఎం మండల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, రమాదేవి, విజయపద్మ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి ..

తల్లాడ: అర్హులైన పేదలందరికీ రేషన్‌కార్డులివ్వాలని సీపీఎం తల్లాడ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు అన్నారు. తల్లాడ మండలం నూతనకల్‌లో శుక్రవారం సీపీఎం శాఖా మహాసభల సందర్భంగా ఆయన ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చి 10 నెలలైనా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయలేదన్నారు. ఇంత వరకు రేషన్ ప్రక్రియ మొదలు కాలేదన్నారు. ఈ సందర్భంగా సీపీఎం నూతనకల్ శాఖా కార్యదర్శిగా శ్రీనివాసరావును ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు సత్యనారాయణరెడ్డి, మోహన్‌రావు, కృష్ణయ్య, కృష్ణయ్య, నన్నేసాహెబ్, ఆనందరావు, వెంకటయ్య పాల్గొన్నారు.

మహిళల హక్కులకై పోరాడుదాం..



మాట్లాడుతున్న మాచర్ల భారతి

పెనుబల్లి: మహిళలపై లైంగిక దాడులు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని, మహిళా హక్కులకై పోరాడాలని ఐద్వా మహిళా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి అన్నారు. శుక్రవారం సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన మండల మహా సభలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి..

సత్తుపల్లిరూరల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి జాజిరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఎం బేతుపల్లి శాఖ మహాసభలో ఆ పార్టీ సీనియర్ నాయకురాలు పోలాసి భాగ్యమ్మ అధ్యతన జరిగింది. కార్యక్రమంలో నాయకులు సనందన్‌రావు, కొండా, వెంకటలక్ష్మి, నాగరాజు, రమాదేవి, లక్ష్మి, రాజ్‌కుమార్, రఘు, శ్రీను పాల్గొన్నారు.

చైన్ స్నాచర్స్ పట్ల అప్రమత్తంగా ఉండండి

కల్లూరురూరల్: ఒంటరిగా వెళ్తున్న మహిళలే లక్ష్యంగా మెడలో ఉన్న బంగారం గొలుసులను దొంగతనం కోసం ప్రయత్నిస్తున్న చైన్ స్నాచర్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని కల్లూరు ఎస్సై ఎస్‌కె షాకీర్ పేర్కొన్నారు. ఎవరైనా గ్రామాల్లో అపరిచితులు, అనుమానం వచ్చిన వ్యక్తుల సమాచారాన్ని తక్షణమే కల్లూరు పోలీస్‌స్టేషన్లకు అందించాలని కోరారు.

స్వర్ణోత్సవ సభను జయప్రదం చేయండి

వైరా: ప్రగతిశీల ఉద్యమాలను బలోపేతం చేయడం ద్వారానే విద్యారంగ సమస్యలు పరిష్కారం అవుతాయని పూర్వ పీడీఎస్‌యూ నాయకురాలు దొబ్బల శిరీష, జిల్లా కార్యదర్శి వెంకటేష్ తెలిపారు. శుక్రవారం వైరాలో పీడీఎస్‌యూ యాభై వసంతాల స్వర్ణోత్సవ సభ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 30న హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా జరిగే ఈ సభకు విద్యార్థులు, ప్రగతిశీల వదులు వేల సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు వినయ్, శ్రీను, హితేష్, వంశీ, యశ్వంత్, వెంకటేష్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

- వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలో టౌన్-1 ఫీడర్ పరిధిలోని మధిర రోడ్డు, బస్టాండ్ ఏరియా, రాజశేఖర్, తాళ్లూరు అపార్ట్‌మెంట్, అమ్మ వాటర్ ప్లాంట్ ఏరియాలో విద్యుత్ లైన్ మరమ్మతుల కారణంగా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈఈ కుమార్ శుక్రవారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు.
- తల్లాడ: తల్లాడ, కుర్నవల్లి సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖా తల్లాడ, కుర్నవల్లి సెక్షన్ల ఏఈలు రాజేష్, సుందర్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కుర్నవల్లి, తల్లాడ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల దృష్ట్యా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 11 గంటల వరకు ఆయా సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.
- ఏన్కూరు: మండలంలోని తిమ్మారావుపేట సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్‌కోతలు విధిస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ ఉమాకాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 33/11 కేవీ సబ్‌స్టేషన్ మరమ్మతుల నిమిత్తం విద్యుత్ కోతలు విధిస్తున్నట్లు తెలిపారు. రాయమాదారం, రాజలింగాల, కోదండరామాపురం తండా, బురదరాఘవాపురం, పీకే బంజరా, పైనంపల్లి తండ, శ్రీరాంపురంతండా, మర్సకుంట, మూలపోచారం, రంగాపురం పరిధిలోని విద్యుత్ కోతలు విధిస్తున్నట్లు, వినియోగదారులు సహకరించాలని కోరారు.

సాగర్ జలాలను విడుదల చేయాలి

కల్లూరురూరల్: ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు తక్షణమే నాగార్జునసాగర్ నీటిని విడుదల చేయాలని కోరుతూ.. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, రైతులు కల్లూరులోని ఇరిగేషన్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పాలెపు రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో.. మాజీ జెడ్పీటీసీ అజయ్‌కుమార్, చెన్నూరు సొసైటీ అధ్యక్షులు రామారావు, పలువురు మాజీ సర్పంచ్‌లు మాట్లాడారు. కాల్వకు గండ్లుపడి 15 రోజులు దాటికప్పటికీ ఇంత వరకు వాటిని మరమ్మతులు చేయించకపోవడం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ విషయమై జలవనరుల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఆనంద్‌కుమార్ సంప్రదించగా.. ఆయన ఆదివారం సాయంత్రానికి సాగునీరు అందిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు. అనంతరం రైతులు విజ్ఞాపన పత్రాన్ని జల వనరుల శాఖ అధికారులకు అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



చింతకాని: ఎండిపోయిన వరిపంట వద్ద ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నాగిలిగొండ గ్రామంలో..

చింతకాని: మండలంలోని నాగిలిగొండ గ్రామంలో ఎండిపోతున్న పంటలను శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. అనంతరం తహసీల్ ఎదుట ధర్నా నిర్వహించి.. తహసీల్దార్ అనంతరాజుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య మాట్లాడారు. సాగర్ జలాలను విడుదల చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి వెంకట్రామయ్య, నాయకులు హనుమంతురావు, రమేష్, శ్రీను, నర్సయ్య, రైతులు పాల్గొన్నారు.

రెండువేల వేమన పద్యపుస్తకాలు పంపిణీ



వేమన పద్య పుస్తకాలతో విద్యార్థులు

సత్తుపల్లిటౌన్: మండలవ్యాప్తంగా రెండువేలు వేమన శతక పద్య పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేసినట్లు స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు తెలిపారు. ఇటీవల ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ, గార్లపాటి పాపచలం, బొల్లేపల్లి సత్యనారాయణరాజు స్మారక ట్రస్ట్ ప్రచురించిన శతక పుస్తకాలను సత్తుపల్లి శాసనసభ్యుడు మట్టా రాగమయి దయానంద్ ఆవిష్కరించిన విషయం తెలిసిందే. రెండు సంస్థలు ప్రచురించిన రెండువేల పుస్తకాలను సత్తుపల్లి మండలంలోని ప్రభుత్వ విద్యా సంస్థలైన ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలతో పాటు ప్రైవేట్ విద్యాసంస్థలకు కూడా ఉచితంగా పంపిణీ చేసినట్లు నిర్వాహకులు గార్లపాటి రామకృష్ణ, బి.మధుసూదన్‌రాజు, ఆషా డైరెక్టర్ రామిశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం వారు పాఠశాలల ఉపాధ్యాయులతో మాట్లాడుతూ.. వేమన శతకంలోని వంద పద్యాలను విద్యార్థులకు చదవడం, రాయడం నేర్పించాలని సూచించారు. నవంబర్ నెలలో బాలల దినోత్సవం సందర్భంగా వంద పద్యాలు నేర్చుకున్న వారితో నవంబర్ నెలాఖరులో మండలస్థాయి వేమన పద్య కళార్చన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

సత్తుపల్లిరూరల్: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్‌యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి, రాష్ట్ర కమిటీ సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ అధ్యక్షతన స్థానిక ఎంఈఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పది నెలలు గడుస్తున్నప్పటికీ కోడిగుడ్ల బిల్లులు, 9 తరగతుల బిల్లులు అల్పాహారం బిల్లులు, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రూ.2వేలు వేతనం పెండింగ్‌లో ఉన్నాయని తక్షణమే దసరా సెలవుల్లోపు పెండింగ్ మెస్ ఛార్జీలు, వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ దసరా కానుక జీఓ రిలీజ్ చేసి అమలు చేయాలని కోరారు. కనీస వేతనం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కనీసం వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి తడికమళ్ల యోబు, ఏఐటీయూసీ మండల అధ్యక్ష, కార్యదర్శులు తెల్లగారపు రామారావు, కర్నాటి బసవయ్య, మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కుంటా వెంకమ్మ, మహాదేవ లక్ష్మి, పొదిలి విజయమ్మ, శ్రీలక్ష్మి, శివకుమారి, సక్కుబాయి, సావిత్రి కృష్ణవేణి, కమల, అనసూయ, వెంకమ్మ, విజయలక్ష్మి, కె.లక్ష్మి, జుబేదా పాల్గొన్నారు.



ఎంఈఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

విద్యార్థులకు గెస్ట్ లెక్చరర్ తరగతులు



శిక్షణ ఇస్తున్న తెలంగాణ ట్రాన్స్‌కో ఏఈ వై.విజయ్‌చరణ్

సత్తుపల్లిరూరల్: మండలంలోని గంగారం సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం బీటెక్ రెండు, మూడో సంవత్సరం విద్యార్థులకు కళాశాల కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో గెస్ట్ లెక్చరర్ తరగతులు నిర్వహించటం జరిగింది. విద్యార్థులకు గంగారం 132/33 కేవీ సబ్‌స్టేషన్ నుంచి తెలంగాణ ట్రాన్స్‌కో ఏఈ వై.విజయ్‌చరణ్ సబ్ స్టేషన్ గురించి కూలంకుషంగా వివరించారు. సబ్‌స్టేషన్ నిర్వహణ, పరికరాలు, డిస్ట్రిబ్యూషన్, మెయింటెనెన్స్ మొదలగు అనేక అంశాలపై విద్యార్థులకు తెలిపారు. సాధారణంగా పవర్ జనరేషన్ స్టేషన్ అంటే విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. సబ్‌స్టేషన్ అంటే ట్రాన్సిలేషన్ లేదా డిస్ట్రిబ్యూషన్ కోసం ఎక్కువ, తక్కువ వోల్టేజీ మార్చబడుతుందన్నారు. ఉత్పత్తి చేసే స్టేషన్, వినియోగదారుల మధ్య, విద్యుత్‌శక్తి వివిధ వోల్టేజి స్థాయిలలో అనేక సబ్‌స్టేషన్ల ద్వారా ప్రవహించవచ్చునని వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పూటుకూరి శేషారత్నకుమారి, ట్రిపుల్‌ఈ విభాగాధిపతి కె.రామకృష్ణ, విద్యార్థులు, కళాశాల ఫ్యాకల్టీ మెంబర్స్ పాల్గొన్నారు.

పరిహారం అందజేస్తాం..

వైరా: వైరాలో గత నెల సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన కోసం స్థానిక కేవీసీఎం కళాశాల సమీపంలోని కొందరి రైతులకు సంబంధించిన పంట పొలాలను అధికారులు తొలగించారు. శుక్రవారం ఆ పంట పొలాలను ఆర్డీఓ గణేష్ పరి శీలించి.. నష్టపోయిన రైతులకు పరిహారం అందిస్తామన్నారు. ఈ సందర్భంగా రైతులు నష్టపోయిన వివరాలను ఆర్డీఓకి తెలుపగా.. ఆయన సానుకూలంగా స్పందించారు. ఆయన వెంట తహసీల్దార్ కేవీ శ్రీనివాస్ ఉన్నారు.

ముగిసిన మండలస్థాయి క్రీడా పోటీలు



వైరా: మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్

వైరా: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ అన్నారు. వైరాలోని సోషల్ వేల్ఫేర్ గురుకుల పాఠశాలలో శుక్రవారం వైరా మండల స్థాయి ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్స్ ఆటల పోటీలను ఆయన ప్రారంభించారు. అంతకు ముందు మున్సిపల్ కమిషనర్ చింతల వేణు, ఎంఈఓ కొత్తపల్లి వెంకటేశ్వర్లు క్రీడల పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సూతకాని జైపాల్, సోషల్ వేల్ఫేర్ ప్రిన్సిపాల్ సమత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

- ఏన్కూరు: స్థానిక గురుకుల విద్యాలయంలో శుక్రవారం బాలురకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విజేతలకు శనివారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ బహుమతులు అందజేయనున్నారు. ప్రిన్సిపాల్ తుడి శ్రీనివాసరెడ్డి, ప్రధానోపాధ్యాయులు కూరకుల సైదయ్య, పీఈటీలు శోభన్, రమేష్, శారద పాల్గొన్నారు.
- మధిర: స్థానిక టీవీఎం పాఠశాలలో రెండో రోజు ఆటలను మండల తహసీల్దార్ రాళ్లబండి రాంబాబు, టౌన్ ఎస్సై సంధ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ వై.ప్రభాకర్ మాట్లాడారు. గడచిన రెండు రోజులుగా విద్యార్థులు చక్కని ఆటను ప్రదర్శించారన్నారు. క్రీడలు సజావుగా నిర్వహించడంలో కృషి చేస్తున్న ఆర్గనైజింగ్ సెక్రటరీ చిన్ని, శ్రీహరి, శ్రీనివాసరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




మధిర: క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న తహసీల్దార్ రాంబాబు

- ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో క్రీడల కన్వీనర్ జీవీఎన్ రాజు, ఎంఈఓ ప్రభాకర్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్వరరెడ్డి, హెచ్ఎం సత్యనారాయణరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ శ్రీనివాసరావు, నాయకులు పాల్గొన్నారు.
- ముదిగొండ: మండలంలోని బాణాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న మండలస్థాయి క్రీడా పోటీలు శుక్రవారం ముగిసాయి. బాలుర జూనియర్, సీనియర్ విభాగాల్లో జరిగిన కబడ్డీ, వాలీబాల్, ఖో ఖో పోటీలు హోరాహోరీగా జరిగాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్రామిరెడ్డి, వివిధ పాఠశాలల పీఈటీలు పాల్గొన్నారు.



కల్లూరు: గెలుపొందిన విజేతలతో ఉపాధ్యాయులు

- కల్లూరు: కల్లూరులో బాలురకు నిర్వహించని మండలస్థాయి క్రీడాపోటీల్లో గెలుపొందిన విజేతలకు ఏంఈఓ దమోదర ప్రసాద్ బహుమతులు అందించారు. శనివారం అథ్లెటిక్స్ నిర్వహించన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో క్రీడల మండల కన్వీనర్ పత్తిపాటి నివేదిత, ప్రచార కార్యదర్శి వీరరాఘవయ్య, బీమా, మండల కార్యదర్శి చిన్నబాబు నాయకులు పాల్గొన్నారు.



ఎర్రుపాలెం: బహుమతులు అందిస్తున్న డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్వరరెడ్డి